నీరజ పార్థివదేహానికి నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి

ఇంద్రారెడ్డికి మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి పరామర్శ

సూర్యాపేట రూరల్, అక్టోబర్ 18 : మండల పరిధిలోని సోలిపేట గ్రామ టీడీపీ జిల్లా సీనియర్ నాయకుడు బీరవోలు ఇంద్రారెడ్డి సతీమణి నీరజ మృతి చెందగా.. శుక్రవారం ఆమె మృతదేహాన్ని మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట మాజీ జడ్పీటీసీ జీడి భిక్షం, నాయకులు యాదగిరి, పరమేశ్, సుధాకర్, సూర్యనారాయణ, శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

గ్రూప్-3 పరీక్షకు 50 కేంద్రాలు : కలెక్టర్

కేసారం వద్ద డబుల్ బెడ్రూమ్ ఇండ్లను పరిశీలిస్తున్న కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

సూర్యాపేట, అక్టోబర్ 18 : డిసెంబర్ 15, 16వ తేదీల్లో నిర్వహించే గ్రూప్ -3 పరీక్షకు జిల్లా వ్యాప్తంగా 50 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ తెలిపారు. టీజీపీఎస్‌సీ చైర్మన్ మహేందర్‌రెడ్డి గ్రూప్-3 పరీక్షల నిర్వహణపై జిల్లా కలెక్టర్లతో శుక్రవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ మాట్లాడారు. సూర్యాపేటలో 30, కోదాడలో 20 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పేపర్లు భద్రపరిచేందుకు స్ట్రాంగ్ రూమ్‌లో అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. సమావేశంలో అధికారులు పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన వసతులు కల్పించాలి : కలెక్టర్

పట్టణ ప్రజలకు మౌలిక వసతులు, పారిశుధ్యం, నీటి సరఫరా సేవలందించడంలో అధికారులు అలసత్వం వహించకుండా మెరుగైన సేవలందించాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో మున్సిపల్, పబ్లిక్ హెల్త్, మిషన్ భగీరథ, మార్కెటింగ్ శాఖల అధికారులతో శుక్రవారం ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. వేసవిలో ఇబ్బందులు పడకుండా ఇప్పటి నుంచే ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఇంజినీరింగ్ అధికారులు మున్సిపాలిటీని రెండు విభాగాలుగా చేసుకొని పర్యటనలు చేయాలన్నారు. జిల్లాలోని ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌ను వాడుకలోకి తెచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. పట్టణంలోని నిలిచిపోయిన పనులను తిరిగి ప్రారంభించేలా కాంట్రాక్టర్లకు నోటీసులు జారీ చేయాలని సూచించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని కొత్తవారితో పని చేయించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ, కమిషనర్ శ్రీనివాస్, మిషన్‌భగీరథ ఎస్‌సీ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

45రోజుల్లో డబుల్ బెడ్రూమ్ ఇండ్లను పంపిణీకి సిద్ధం చేయాలి : కలెక్టర్

సూర్యాపేట రూరల్, అక్టోబర్ 18 : 45 రోజుల్లో డబుల్ బెడ్రూమ్ ఇండ్లలో అన్ని పనులు పూర్తి చేసి లబ్ధిదారులకు పంపిణీకి సిద్ధం చేయాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. మండల పరిధిలోని కేసారం వద్ద ఇందిరమ్మ ఫేజ్ -2 డబుల్ బెడ్రూమ్ ఇండ్లు, తాళ్ల ఖమ్మంపహాడ్‌లో ప్రభుత్వ పాఠశాలను శుక్రవారం ఆయన తనిఖీ చేసి మాట్లాడారు. అన్ని ఇండ్లకు కరెంట్, నీటి వసతి, వాటర్ సంప్, సెప్టిక్ ట్యాంక్ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట తాసీల్దార్ శ్యామ్ సుందర్‌రెడ్డి, ఆర్‌అండ్‌బీ డీఈ పవన్‌కుమార్ పాల్గొన్నారు.

లిఫ్ట్ పైప్‌లైన్ బాధితులకు నష్టపరిహారం అందిస్తాం : ఆర్డీఓ

చింతలపాలెంలో రైతులతో మాట్లాడుతున్న ఆర్డీఓ శ్రీనివాస్

చింతలపాలెం, అక్టోబర్ 18 : ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ లిఫ్ట్ పైపులైన్ నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులకు భూసేకరణ చట్టం ప్రకారం నష్టపరిహారం అందిస్తామని ఆర్డీఓ శ్రీనివాసులు అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో పైప్‌లైన్ కింద భూములు కోల్పోతున్న రైతులతో శుక్రవారం ఆయన సమావేశం నిర్వహించి మాట్లాడారు. వెల్లటూరులో 80 ఎకరాలు, చింతలపాలెంలో శివారులో 26.20 గుంటలు భూ సేకరణ చేసినట్లు తెలిపారు. వాటిలో 68 ఎకరాల్లో పంపుహౌజ్ నిర్మించనున్నట్లు తెలిపారు. పైప్‌లైన్ కింద నష్టపోతున్న రైతులకు ప్రభుత్వం తగిన పరిహారం అందిస్తుందని హామీ ఇచ్చారు. అనంతరం రైతుల నుంచి అభిప్రాయాలు సేకరించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ భూములను ప్రభుత్వ మార్కెట్ ధరకు కాకుండా, బహిరంగ మార్కెట్ విలువ ప్రకారం పరిహారం చెల్లించాలని కోరారు. పైప్‌లైన్ కింద కొందరు రైతుల సగం భూమి పోగా.. మిగిలిన సగాన్ని కూడా ప్రభుత్వమే తీసుకోవాలని ఆర్డీఓను కోరారు. కార్యక్రమంలో తాసీల్దార్ సురేందర్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

సౌత్ జోన్ బాడ్మింటన్‌కు ఎస్‌వీ కళాశాల విద్యార్థులు

విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ వెంకటేశులు

సూర్యాపేట అర్బన్, అక్టోబర్ 18 : ఎంజీయూ పరిధిలో నిర్వహించే ఇంటర్ కాలేజియేట్ షటిల్ బ్యాడ్మింటన్ పోటీలకు పట్టణంలోని ఎస్‌వీ డిగ్రీ కళాశాల విద్యార్థులు షేక్ నిహాల్, సీహెచ్ కార్తీక్ ఎంపికయ్యారు. ప్రిన్సిపాల్ వెంకటేశులు శుక్రవారం వీరిని అభినందించారు. ఈ నెల 25 నుంచి 29 వరకు చెన్నైలో నిర్వహించే పోటీల్లో వీరు పాల్గొననున్నట్లు తెలిపారు. పీడీ వెంకన్న, అధ్యాపకులు కృష్ణ, మధు పాల్గొన్నారు.

హామీలను అమలు చేయాలి : రేణుక

సూర్యాపేటటౌన్, అక్టోబర్ 18 : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సీపీఐఎంఎల్ మాస్‌లైన్ సూర్యాపేట డివిజన్ కార్యదర్శి కొత్తపల్లి రేణుక డిమాండ్ చేశారు. స్థానిక లెనిన్ నగర్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆమె హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

PLOT FOR SALE
★గజం: 2,500/- నార్కెట్‌పల్లి దగ్గర గేటెడ్ కమ్యూనిటీ వెంచర్‌లో స్విమ్మింగ్ పూల్, కాటేజీ, 30 పండ్ల మొక్కలు, 30 ఎర్రచందనం మొక్కలతో 5 & 10 గుంటల ప్లాట్స్ అమ్మబడును. దసరా ఆఫర్ 10 గ్రా. గోల్డ్ కలదు. 6304222202.
NT-338782

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
సల్లగొండ: 9182777626 | సల్లగొండ: 9182777635 | దేవరకొండ: 9182777635
హుజూర్‌నగర్: 9182777059 | సూర్యాపేట: 9182777630 | భువనగిరి: 9182777638
మిర్యాలగూడ: 9182777059 | కోదాడ: 9182777196 | తుంగతుర్తి: 9182777638

ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

• కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

పెన్‌పహాడ్ : అనాజిపురంలో ఐకేపీ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

కోదాడ రూరల్ : గుడిబండలో కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తున్న అడిషనల్ కలెక్టర్ బీఎస్ లత

పెన్‌పహాడ్, అక్టోబర్ 18 : ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. మండలంలోని అనాజిపురం గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. దొడ్డు రకం క్వింటాకు ఏ గ్రేడ్ ధాన్యం రూ.2320, బీ రూ.2203, సన్నరకం వడ్లకు రూ.500 కలిపి 2,820 ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. అనంతరం మండల పరిధిలోని నాగులపాటి అన్నారం గ్రామ పంచాయతీని తనిఖీ చేశారు. ఇంటి పన్ను సకాలంలో వసూలు చేయకపోవడం, రికార్డులు అందుబాటులో ఉంచకపోవడం, గ్రామంలో పర్యవేక్షణ లేక పోవడాన్ని గమనించి పంచాయతీ కార్యదర్శి కె.అశోక్‌కు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని జిల్లా పంచాయతీ అధికారిని ఆదేశించారు. అనంతరం అదే గ్రామంలో 5,100 మెట్రిక్ టన్నుల ఏఎంసీ ధాన్యం నిల్వ గోదామ్‌ను పరిశీలించారు. ఆయన వెంట డీఆర్డీఓ అప్పారావు, తాసీల్దార్ లాలూనాయక్, ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, ఏపీఎం అజయ్‌నాయక్, ఏఓ అనిల్‌నాయక్, ఎంపీఓ సంజీవయ్య, ఆర్ఐ రంజిత్‌కుమార్, మాజీ సర్పంచ్ చెన్ను శ్రీనివాస్‌రెడ్డి, బీవీకేలు పాల్గొన్నారు.

అన్ని చోట్లా ప్రారంభించాలి : కలెక్టర్

సూర్యాపేట : జిల్లాలోని అన్ని మండలాల్లో నేడు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అధికారులను ఆదేశించారు. జిల్లాలోని తాసీల్దార్లు, ఎంపీడీఓలు, ఏఓలు, పీఏసీఎస్ అధికారులు, ఐకేపీ సిబ్బంది, ఏపీఎంలతో శుక్రవారం ఆయన వెబ్‌ఎక్స్‌లో మాట్లాడారు. ధాన్యం ఆరబెట్టుకొని తెమ్మని రైతులకు సూచించాలన్నారు. తేమ శాతం 17 ఉండేలా చూడాలన్నారు. కొనుగోలు కేంద్రాల మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ధాన్యం తడువకుండా టార్పలిన్లు, కవర్లు సిద్ధంగా ఉంచాలన్నారు. ప్రతి సంచిపై సెంటర్ నంబర్, జిల్లా కోడ్‌ను తప్పనిసరిగా వేయాలన్నారు. రాత్రి సమయంలో బందోబస్తు నిర్వహించాలన్నారు. హుజూర్‌నగర్, కోదాడ నియోజకవర్గాల పరిధిలో అంతరాష్ట్ర చెక్ పోస్టు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఏసీ బీఎస్ లత, డీఆర్డీఓ అప్పారావు, డీఏఓ శ్రీధర్‌రెడ్డి, పద్మ, రాజేశ్వర్‌రావు పాల్గొన్నారు.

కోదాడ రూరల్ : ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అడిషనల్ కలెక్టర్ బీఎస్ లత అన్నారు. మండల పరిధిలోని గుడిబండ, తమ్మరగ్రామాల్లో శుక్రవారం ఆమె ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో ఆర్డీఓ సూర్యానారాయణ, తాసీల్దార్ వాజిద్, మండల వ్యవసాయాధికారి పాలెం రజని, పీఏసీఎస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, వైస్ చైర్మన్ బుడిగం నాని, డైరెక్టర్లు పాల్గొన్నారు.

మఠంపల్లి : మండల కేంద్రంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో పెదవీడు, బక్కమంతుల గూడెం గ్రామాల్లో తాసీల్దార్ మంగా రాథోడ్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ రామచంద్రయ్య, డీఎస్ఓ రాజేశ్వర్, డీటీసీఎస్ రాంరెడ్డి, పీఏసీఎస్ సీఈఓ తిరుపతయ్య, డైరెక్టర్లు కొమ్ము అరుణ సైదులు, గోలి చంద్రం, ఏఈఓ శ్రావ్య, ఆంతోని, మల్‌రెడ్డి ఆదినారాయణరెడ్డి, ఎస్‌కే. కరీం, గంగసాని ఎల్లారెడ్డి పాల్గొన్నారు.

గరిడేపల్లి : మండలంలోని గడ్డిపల్లి గ్రామంలో రైతు సేవా సహకార సంఘం గడ్డిపల్లి సొసైటీ ఆధ్వర్యంలో తాసీల్దార్ బండా కవిత ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. మండల వ్యవసాయాధికారి ప్రీతమ్, సీఈఓ సైదులు, సహకార శాఖ అసిస్టెంట్ రిజిస్ట్రార్ కమల, వైస్ చైర్మన్ శానం వీరభద్రయ్య, డైరెక్టర్లు, సంఘం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ : పట్టణ ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగొలు కేంద్రాన్ని ఆర్డీఓ శ్రీనివాసులు ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ జక్కుల నరేందర్, వ్యవసాయ మార్కెట్ అధికారి శ్రీధర్, తాసీల్దార్ నాగేందర్, డీటీసీఎస్ రాజశేఖర్, సీఈఓ నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

చిలుకూరు : ఐకేపీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తాసీల్దార్ ధ్రువకుమార్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఏఈ శ్రీధర్, సీపీఎం నర్సయ్య, ఆర్ఐలు సీతయ్య, శ్వేత, ఏఈఓ శిరీష పాల్గొన్నారు.

అనంతగిరి : మండలంలోని త్రిపురవరంలో ఐకేపీ ఆధ్వర్యంలో తాసీల్దార్ హిమబిందు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఏపీఎం లక్ష్మి, అధికారులు పాల్గొన్నారు.

చివ్వెంల : మండల పరిధిలోని ఐలాపురంలో ఐకేపీ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాన్ని మండల ప్రత్యేకాధికారి కే జగదీశ్వర్‌రెడ్డి ప్రారంభించారు. తాసీల్దార్ కృష్ణయ్య, ఏఓ వెంకటేశ్వర్లు, ఏపీఎం సైదయ్య, సీసీలు ఉపేందర్, వెంకన్న, ఏఈఓ శైలజ పాల్గొన్నారు.

మద్దిరాల : మండలంలోని ముకుందాపురం గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని తాసీల్దార్ అమీన్ సింగ్, ఎంపీడీఓ సత్యనారాయణరెడ్డి ప్రారంభించారు. ఏపీఎం మైసయ్య పాల్గొన్నారు.

అర్వపల్లి : మండలంలోని తిమ్మాపురంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పీఏసీఎస్ మాజీ చైర్మన్ ఇందుర్తి వెంకట్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో వీరస్వామి, లక్ష్మాజి, కోటిరెడ్డి, సురేశ్, వాసుదేవరెడ్డి, బాలరాజు పాల్గొన్నారు.

పిడుగుపడి 39 జీవాలు మృతి

నేరేడుచర్ల : పిడుగుపడి మృతి చెందిన గొర్రెలు

నేరేడుచర్ల, అక్టోబర్ 18 : మండలంలోని బోడల్‌దిన్న గ్రామ సమీపంలో పిడుగుపడి 30 గొర్రెలు, 9మేకలు మృతి చెందిన ఘటన శుక్రవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని బొడల్‌దిన్న గ్రామానికి చెందిన మల్లెపూల లింగయ్య, యాలకాని ఆంజనేయులు తమ గొర్రెల గుంపును మేపడం కోసం గ్రామ శివారులోని పొలాల వద్దకు తోలుకెళ్లారు. అవి మేస్తున్న సమయంలో ఉరుములు, మెరుపులతో భారీ వర్షం కురువడంతో గొర్రెలన్నీ సమీపంలోని చెట్టుకిందకు చేరాయి. ఆ సమయంలో చెట్టుపైన పిడుగు పడడంతో 30 గొర్రెలు, 9 మేకలు మృతి చెందినట్లు కాపరులు తెలిపారు. వీటి విలువ సుమారు రూ.6లక్షల వరకు ఉంటుందని బాధితులు పేర్కొన్నారు.

గరిడేపల్లి : మండలంలోని సోమ్లాతండాకు చెందిన గుగులోతు బీచ్యానాయక్‌కు చెందిన గేదె శుక్రవారం సాయంత్రం పిడుగుపడి మృతి చెందింది. దీని విలువ సుమారు రూ.50వేలు ఉంటుందని యజమాని తెలిపాడు.

కాంగ్రెస్ పార్టీలో వర్గపోరు

ఎంపీడీఓ కార్యాలయంలో ఫిర్యాదు చేస్తున్న రఘునాథపాలెం కాంగ్రెస్ నాయకులు

మఠంపల్లి, అక్టోబర్ 18 : మండలంలోని రఘునాథపాలెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ వర్గపోరు రచ్చకెక్కింది. గ్రామంలో ఇందిరమ్మ కమిటీ ఎన్నికలో సీనియర్ నాయకులకు ప్రాధాన్యత ఇవ్వలేదని, కమిటీని రద్దు చేసి కొత్త కమిటీని ఎన్నుకోవాలని కాంగ్రెస్ నాయకులు స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పార్టీ అధికారంలో లేకపోయినా ఎంతో కష్టపడి పనిచేసిన సీనియర్లకు కనీస సమాచారం ఇవ్వకుండా కమిటీ ఎన్నుకోవడం ఏంటని ప్రశ్నించారు. పార్టీలో కొత్తగా వచ్చిన వారికి పదవులు ఇచ్చారని, ఈ కమిటీ చెల్లదని, రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బొబ్బ రవీందర్‌రెడ్డి, సన్నగండ్ల ఫకీర్ అహ్మద్, పందిరి పుల్లారెడ్డి, మహ్మద్ జమీల్, లక్ష్మయ్య, నర్సింహారావు, రెడబోతుల శ్రీనివాస్‌రెడ్డి, కిషన్‌నాయక్, పెద్దారపు పున్నయ్య తదితరులున్నారు.

కమ్యూనిస్టులు బలహీన పడితే దేశానికి నష్టం : జూలకంటి

మాట్లాడుతున్న జూలకంటి రంగారెడ్డి

మఠంపల్లి, అక్టోబర్ 18 : కమ్యూనిస్టులు బలహీన పడితే దేశానికి, ప్రజలకు నష్టమని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. మండలంలోని భీమ్లాతండాలో శుక్రవారం జరిగిన పార్టీ 8వ మండల సభలో ఆయన హాజరై మాట్లాడారు. స్వాతంత్ర్య పోరాట కాలంలో దేశ సమగ్రత, సార్వభౌమాధికారం కోసం కమ్యూనిస్టులు పోరాడినట్లు గుర్తు చేశారు. నేడు దేశంలో మోడీ పాలనలో మతతత్వం చెలరేగుతుందని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. శాగంరెడ్డి జగన్మోహన్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు నాగారపు పాండు, పారేపల్లి శేఖర్‌రావు, జిల్లా కమిటీ సభ్యులు భూక్య పాండూనాయక్, కందగట్ల అనంత ప్రకాశ్, పల్లె వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

నర్సయ్య మృతి పార్టీకి తీరని లోటు

హుజూర్‌నగర్ : పట్టణానికి చెందిన సీపీఎం సీనియర్ నాయకుడు పాశం నర్సయ్య మృతి పార్టీకి తీరని లోటు అని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు చేపట్టాలి : సీహెచ్‌ఓ

తాళ్ల సింగారం గ్రామస్తులకు అవగాహన కల్పిస్తున్న సీహెచ్‌ఓ చరణ్ నాయక్

నూతనకల్, అక్టోబర్ 18 : వర్షాకాలంలో వ్యాధులు ప్రబలకుండా, ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని జాగ్రత్తలు పాటించాలని సీహెచ్‌ఓ చరణ్‌నాయక్ అన్నారు. మండల పరిధిలోని తాళ్ల సింగారం గ్రామంలో వైద్య సిబ్బంది శుక్రవారం ప్రజలకు పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ మాణిక్యమ్మ, దేవిరెడ్డి వెంకట్‌రెడ్డి, వనిత, రజిత ఉన్నారు.

జ్ఞాన సుందర్‌పై చేసిన విమర్శలను ఉపసంహరించుకోవాలి : వేణు

సూర్యాపేటటౌన్, అక్టోబర్ 18 : జ్ఞాన జ్ఞానసుందర్ రాజకీయ జీవితాన్ని మాదిగలే అంతం చేస్తారని కందుకూరి సోమన్న చేసిన విమర్శలను ఉపసంహరించుకోవాలని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి జిల్లా చైర్మన్ వీర్జాల వేణు బలరాం అన్నారు. పట్టణంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన హాజరై మాట్లాడారు.

ఐద్వా మహాసభలను విజయవంతం చేయాలి : జ్యోతి

సూర్యాపేటటౌన్, అక్టోబర్ 18 : ఈ నెల 21, 22, 23 తేదీల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో జరిగే ఐద్వా రాష్ట్ర 4వ మహాసభలను విజయవంతం చేయలని సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దెల జ్యోతి పిలుపునిచ్చారు. స్థానిక ఎంవీఎన్ భవన్‌లో మహాసభల గోడపత్రికలను శుక్రవారం ఆమె ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు ఉన్నారు.

నిరుద్యోగులపై లాఠీచార్జ్ సరికాదు : నవీన్‌కుమార్

నవీన్‌కుమార్

గరిడేపల్లి, అక్టోబర్ 18 : న్యాయం కోసం శాంతియుతంగా పోరాడుతున్న నిరుద్యోగులపై లాఠీచార్జ్ చేయడం సరికాదని బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకుడు రాపోలు నవీన్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. అశోక్‌నగర్‌లో పోరాడుతున్న నిరుద్యోగులను పెయిడ్ ఆర్టిస్టులుగా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం సోషల్‌మీడియాలో ట్రోల్ చేయడం సరికాదన్నారు. వెంటనే జీఓ నంబర్ 29ను రద్దు చేసి కేటగిరీల వారీగా మార్కులను రిలీజ్ చేసి, గ్రూప్ -1 రీషెడ్యూల్ చేయాలని డిమాండ్ చేశారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత

చింతలపాలెం : పట్టుబడిన రేషన్ బియ్యంతో ఎస్ఐ అంతిరెడ్డి

పాలకవీడు, అక్టోబర్ 18 : మండలంలోని ఎల్లాపురం గ్రామ శివారులో గరిడేపల్లి మండలం కోనాయిగూడెం గ్రామానికి చెందిన జిల్లా సత్యనారాయణ, హనుమంతు కలిసి 60క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని గురువారం రాత్రి రెండు ట్రాక్టర్లలో తరలిస్తుండగా ఎల్లాపురం గ్రామ శివారులో పట్టుకున్నట్లు ఎస్ఐ లక్ష్మీ నర్సయ్య తెలిపారు. రెండు ట్రాక్టర్లను స్వాధీనం చేసుకొని సివిల్ సప్లయ్ డీటీ రాజశేఖర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

చింతలపాలెం : మండల పరిధిలోని గుడిమల్కాపురం గ్రామానికి చెందిన పులి గోపి ఇంట్లో పీడీఎస్ బియ్యాన్ని అశోక్ లీల్యాండ్ వాహనంలో లోడ్ చేస్తున్నారనే సమాచారం మేరకు దాడులు జరిపి 30 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని శుక్రవారం పట్టుకున్నట్లు ఎస్ఐ అంతిరెడ్డి తెలిపారు. గోపితో పాటు డ్రైవర్ ఖాసీంపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

పుస్తక పఠనంతోనే నేర సంస్కృతికి చెక్ : నాగేశ్వర్‌రావు

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న తెలంగాణ స్టేట్ పీపీ నాగేశ్వర్‌రావు

కోదాడ, అక్టోబర్ 18 : నేర సంస్కృతిని తుది ముట్టించడానికి, సమాజ సమతుల్యతను సాధించటానికి పుస్తక పఠనమే పనిముట్టని తెలంగాణ స్టేట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పల్లె నాగేశ్వర్‌రావు అన్నారు. రచయిత జూలూరు గౌరీశంకర్ రచించిన ఆత్మకథనాత్మక దీర్ఘకావ్యం జూలూరు పథం గ్రంథాన్ని ఉమ్మడి జిల్లాలోని 94 గ్రంథాలయాలకు బహూకరించే కార్యక్రమ సభ శుక్రవారం కోదాడ పెన్షనర్స్ భవన్‌లో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లెల్లో గ్రంథాలయాలను అభివృద్ధి పరిస్తేనే సమాజం ప్రశాంతంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సాహిత్య అకాడమీ సభ్యుడు ప్రసేన్, డాక్టర్ జాస్తి సుబ్బారావు, రాయపూడి చిన్ని, పార సీతయ్య, సీహెచ్ లక్ష్మీనారాయణరెడ్డి, బద్ధం భద్రారెడ్డి, బంగారు నాగమణి, ఎస్ ఆర్కే మూర్తి, వెంకటేశ్వర్లు, నాగేశ్వర్‌రావు, కృష్ణమూర్తి, గంథం బంగారు, ఎండీ ఖలీల్ అహ్మద్ పాల్గొన్నారు.

ధర్మాపురంలో కేవీకే శాస్త్రవేత్తల సందర్శన

రైతులకు సూచనలిస్తున్న కేవీకే శాస్త్రవేత్తలు

పెన్‌పహాడ్, అక్టోబర్ 18 : మండలంలోని ధర్మాపురం గ్రామంలో సాగవుతున్న వరి పంటను కేవీకే గడ్డిపల్లి శాస్త్రవేత్తలు, వ్యవసాయశాఖ అధికారులు శుక్రవారం సందర్శించారు. పంటకు బ్యాక్టీరియా ఆకు ఎండు తెగులు వ్యాపించే అవకాశం ఉందని, నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. ఎండు ఆకు తెగులు నివారణకు స్టెప్టోమైసిన్, ప్లాంటమైసిన్, ఆగ్రోమైసిన్ 80గ్రాములను 200లీటర్ల నీటికి కలిపి ఎకరానికి పిచికారీ చేయాలన్నారు. శాస్త్రవేత్తలు ఎ.కిరణ్, మృత్తిక శాస్త్రవేత్త డి.అదర్శ్, సస్యరక్షణ శాస్త్రవేత్త, మండల వ్యవసాయాధికారి బి.అనిల్‌కుమార్, రైతులు పాల్గొన్నారు.

మంచినీటి సహాయకులకు శిక్షణ



ట్రైనింగ్ సర్టిఫికెట్లను అందిస్తున్న ఎంపీడీఓ వెంకటేశ్వర్లు

పెన్‌పహాడ్, అక్టోబర్ 18 : మండలంలోని 29గ్రామ పంచాయతీల మంచినీటి సహాయకులకు శుక్రవారం ఎంపీడీఓ కార్యాలయంలో క్లోరినేషన్ అంశంపై శిక్షణ నిర్వ